29 నుండి శిల్పారామంలో ప్రాంతీయ డ్వాక్రా బజార్ : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 29 నుండి ఏప్రిల్ 09 వరకు ప్రాంతీయ డ్వాక్రా బజార్, సరస్ ఫెయిర్- 2023 ను స్థానిక శిల్పారామం లో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళల / రైతు ఉత్పాదక గ్రూప్ ల వివిధ ఉత్పత్తుల ప్రదర్శన , అమ్మకాలు వుంటాయని నగర ప్రజలు వీటిని ప్రోత్సహించాలని, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

తిరుమలలో భక్తుల రవాణా కోసం 10 విద్యుత్ ధర్మరథాలు

- ప్రారంభించిన టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి
- రూ.18 కోట్లతో బస్సులను విరాళంగా అందించిన మేఘా సంస్థ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమలలో భక్తులను ఉచితంగా రవాణా చేసేందుకు 10 నూతన విద్యుత్ ధర్మరథాలను టిటిడి ఛైర్మన్ వైవి. సుబ్బారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఒలెక్ట్రా సంస్థకు చెందిన రూ.18 కోట్లు విలువైన ఈ విద్యుత్ బస్సులను హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ టిటిడికి విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి, జెఈవో శ్రీ వీరబ్రహ్మంతో కలిసి ఛైర్మన్ తిరుమలలోని రాంభగీచా విశ్రాంతి గృహాల వద్ద ధర్మరథాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో పర్యావరణ పరిరక్షణ కోసం వాహన కాలుష్యాన్ని తగ్గించ దానికి డీజిల్ వాహనాల స్థానంలో దశలవారీగా విద్యుత్ వాహనాలు ప్రవేశపెట్టాలని టీటీడీ బోర్డు నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో తిరుమలలో విధులు నిర్వహి స్తున్న అధికారులకు 35 విద్యుత్ కార్లు ఇచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీవైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎపిఎస్‌ఆర్‌టిసి తిరుమల-తిరుపతి మధ్య 65 విద్యుత్ బస్సులు నడుపుతోందన్నారు. హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ ఒక్కో బస్సును రూ.1.80 కోట్ల ఖర్చుతో తయారు చేయించి 10 బస్సులను టిటిడికి అప్పగించిందన్నారు. తిరుమలలోని వర్క్‌షాప్ సమీపంలో విద్యుత్ బస్సుల కోసం ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ బస్సులు నడిపేందుకు టిటిడి డ్రైవర్లకు ఒలెక్ట్రా సంస్థ శిక్షణ ఇస్తుందని, ఏప్రిల్ 15 నుండి తిరుమలలో భక్తులకు ఈ బస్సులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.కాగా, టిటిడి ఛైర్మన్, ఈవో ఇతర అధికారులు కలిసి తిరుమలలో విద్యుత్ ధర్మరథాల్లో ప్రయాణించి ట్రయల్ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా సంస్థ సిఎండి శ్రీ కెవి.ప్రదీప్, టిటిడి చీఫ్ ఇంజనీర్ శ్రీనాగేశ్వరరావు, ఎస్ఇ -2 జగదీశ్వర్‌రెడ్డి, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, ఆరోగ్యశాఖాధికారిడాక్టర్ శ్రీదేవి, డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, విజిఓ బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలి

పోషన్ పక్వాడ అవగాహన సదస్సులో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ప్రోత్సహించాలని సత్యవేడు జడ్పిటిసి,జిల్లా పరిషత్తు అంగనవాడి స్థాయి సంఘము సభ్యురాలు విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.సోమవారం స్థానిక వైయస్సార్ క్రాంతి పద కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా పై అవగాహన సదస్సు జరిగింది.ముఖ్య అతిథులుగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ప్రోత్సహించాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది పోషన్ పక్వాడ అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.ముఖ్యంగా తల్లి శిశు మరణాలను గణనీయంగా తగ్గించాలన్నదే పోషణ్ పక్వాడా కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇందులో భాగంగానే ప్రతి ఏడాది మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషక ఆహార ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఆమె గుర్తు చేశారు.తద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం,ఆరోగ్యకరమైన భారతదేశం వైపు అడుగులు వేయడం లక్ష్యంగా ప్రభుత్వ నిర్ణయించిందన్నారు.బలవర్ధకమైన ఆహార పదార్థాల్లో ముఖ్యమైనవి రాగి పిండి అన్నారు.దీని ద్వారా కేవలం రొట్టె జావా కాకుండా అనేక రుచికరమైన వంటలు చేసుకోవచ్చని అన్నారు.అంగన్వాడి కార్యకర్తలు రాగి పిండితో తయారుచేసి ప్రదర్శనలో ఉంచిన వివిధ వంటకాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.రాగి జావా తాగడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తహీనత,బిపి,గుండె జబ్బులు వంటి వ్యాధులు దరిచేరే అవకాశాలు ఉండదన్నారు.వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం కారు చౌకగా లభించే రాగి పిండి,అటుకులు,సపోటో, జామ వంటి పండ్లను అధికంగా తీసుకోవడం ఆరోగ్యకరమ న్నారు. ఇందులో అనేక రకాల పోషక విలువలు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, ఎంపీడీవో బాలగణేష్,వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత,సిసి జీవా,ఉపాధి ఇన్చార్జి ఎపిఓ లోకమ్మ,ఎంఈఓ రవి, దాసు కుప్పం పీహెచ్సీ ఎంపిహెచ్ఈఓ వెంకటరమణ,మండల పరిషత్తు సీనియర్ అసిస్టెంట్ శివయ్య, పలువురు అంగనవాడి కార్యకర్తలు,సంఘమిత్రలు,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే కూలీలు

- మండు టెండలో పనిచేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : బోధించాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులు బాల కార్మికులు గా మార్చి పనులు చేయడం హేయమైన చర్య వివిధ అటవీ ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడం కోసం గిరిజనుల పిల్లలను వారి తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించారు, మండుటెండలోనే విద్యార్థులు కూలీలుగా మారి పనిచేస్తున్న దృశ్యం మండల కేంద్రంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో సోమవారం చోటు చేసుకున్నది. ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థ కోసం ప్రభుత్వం అందించిన డెస్క్ లు పాఠశాలలో నిల్వ ఉంచారు, ప్రస్తుతం ఉన్న పాఠశాల నుంచి నూతన భవనంలోకి మార్చడానికి ఈ డెస్క్ లను కూలీల ద్వారా తరలించాలి, సదరు ప్రిన్సిపాల్ దామోదర నాయుడు విద్యార్థులను కూలీలుగా మార్చి సుమారు 200 డెస్క్ లను ట్రాక్టర్ కి విద్యార్థి చేత మండుటెండలో పనులు చేయించారు, విద్యార్థులు బలహీనమైన స్థితిలో ఉన్నప్పటికీ పనులు చేయించడం దారుణంగా మారింది. పుస్తకాలు పట్టుకుని చదువుకోవాల్సిన విద్యార్థులు పనులు చేయడం న్యాయమా.. పాఠశాల ఉన్నత స్థాయి అధికారులు కూలీలకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని విద్యార్థులచే పనులు చేయించారు, కింద కాళ్లు కాలుతూ ఇనప బెంచీలు పట్టుకోవడంలో చేతులు మండుతూ మండుటంలో పనులు చేయించారు దీనిపై సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులు చదువుకోసమే ఉండేలా బాధ్యత ఎంతైనా ఉన్నది.

వెంకటగిరి మండల కేంద్రంలో " నేడు వైయస్సార్ ఆసరా

విశాలాంధ్ర - వెంకటగిరి : ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న... వైయస్సార్ ఆసరా 3వ విడత లబ్ధిదారులతో... మంగళవారం ఉదయం 9:30 గంటలకు వెంకటగిరి పట్టణం కాలేజీ మెట్టలోని గార్డెన్స్ ఫంక్షన్ హాల్ (మదర్ అకాడమీ స్కూలు పక్కన) నందు సమావేశం జరుగుతుందని వెంకటగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తంబిరెడ్డి తనూజ "వెంకటగిరి మీడియా ద్వారా తెలియజేశారు. ఈ సమావేశానికి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. వెంకటగిరి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తంబిరెడ్డి తనూజ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా టీడీపీ నేతల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో ఆదివారం నాయుడుపేటలోని కృష్ణారెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి టీడీపీ నేతలకు, అభిమానులకు పంచి పెట్టారు. అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. వీరిద్దరికీ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు మహిళా కార్యదర్శి గీతారెడ్డి, వెంకటగిరి పట్టణ అధ్యక్షురాలు రుద్రాక్షల కౌసల్యమ్మ, నాయుడుపేట పట్టణ కమిటీ మహిళలు లక్ష్మీ, పద్మ, అరుణ, పద్మమ్మ, చంద్రిక, పార్వతమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

పరిశ్రమల సామాజిక బాధ్యత ఇదేనా...?

- ప్రజల సమస్యలు గాలికి
- పాలకులూ యాజమాన్యం వైపే

విశాలాంధ్ర- తొట్టంబేడు: పరిశ్రమలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి... ఆర్థికాభివృద్ధి సాధించ డానికి ఉపయోగపడాలి. ఆ కోరికతోనే రైతులు తమకు జీవనాధారమైన భూమిని పరిశ్రమల స్థాపనకు ఇస్తున్నారు. రైతుల నుంచి భూమి తీసుకోవడానికి పాలకులు, పెట్టుబడి దారులు ఎన్నో ఆశలు కల్పిస్తారు. భూమిని స్వాధీనం చేసుకుని పరిశ్రమలు స్థాపించాక రైతుల పైనే వారు స్వారీ చేయడం మొదలు పెడతారు. పాలకులూ మామూళ్ల మత్తులో పరిశ్రమల నిర్వాహకులకు అండగా నిలుస్తున్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఇదే జరుగుతోంది. ఇందులో ఒకటి ఈసీఎల్ పరిశ్రమ కాగా... రెండవది అక్సోరా. ఈ రెండూ పరిశ్రమలు పరిసర ప్రాంతాల ప్రజలతో చెలగాటం ఆడుతున్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద సుమారు మూడు దశాబ్దాల కిందట ల్యాంకో పరిశ్రమ సుమారు 60ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ కోసం పూతలపట్టు- నాయుడుపేట ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఎంతో విలువైన భూమిని రైతులు త్యాగం చేశారు. పరిశ్రమ స్థాపన సమయంలో నిర్వాసితులకు జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరం తీరాక బాధితులకు మొండి చెయ్యి చూపారు. సుమారు రెండు దశాబ్దాల వరకు యాజమాన్యం మారలేదు. ఆ తరువాత జరిగిన పరిణామాల్లో యాజమాన్యం మారింది. ల్యాంకోగా ఉన్న పేరును శ్రీకాళహస్తి పైప్స్ అని పేరు మార్చారు. ఆ తరువాత ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ (ఈసీఎల్) గా మళ్లీ పేరు మార్చారు. మొదటి యాజమాన్యం ఉన్నపుడు స్థానికులతో పెద్ద వివాదాలు ఉండేవి కావు. అయితే యాజమాన్యం మారిన తరువాత ఈసీఎల్ వద్ద నిత్యం వివాదమే. ఈ పరిశ్రమలో ఉత్పత్తులు పెంచడానికి భూమి అవసరమైంది. దీంతో పరిశ్రమ పక్కనే ఉన్న భూమిపై ఈసీఎల్ వారి కన్ను పడింది. వారు తమ పలుకుబడిని వినియోగిస్తూ వివిధ మార్గాల ద్వారా ఇప్పటి వరకు రెండు వందల ఎకరాలకు పైగా భూమిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అందులో భాగంగానే సుమారు ఎనిమిది దశాబ్దాలుగా ఉన్న చిందేపల్లె రహదారిని కూడా అధికార బలంతో స్వాధీనం చేసుకుని అడ్డంగా గోడ కట్టేశారు. ఈ రోడ్డును మూసివేయడం వెనుక కేంద్ర ప్రభుత్వంలో కీలక నేత హస్తం ఉందని బలంగా ప్రచారం జరుగుతోంది. అయితే స్థానిక బీజేపీ నేతలు ఈ ప్రచారం ఖండిస్తున్నారు. చిందే పల్లె వాసులకు న్యాయం చేయాలని చెప్పాల్సింది పోయి... తమ నేత పేరు వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్థానిక బీజేపీ నేతలు హెచ్చరికలు చేయడం విడ్డూరంగా ఉంది. ఈ నేతలు ప్రజల పక్షమా...? లేక యాజమాన్యం పక్షమా అర్థం కావడం లేదు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకున్నా కేంద్ర పెద్దల అండ చూసుకుని ఈసీఎల్ యాజమాన్యం రెచ్చిపోతోందన్న విమర్శలు ఉన్నాయి. పోలీసులను వాడుకుని శాంతియుతంగా నిరసన చేసే సామాన్య ప్రజలపైనా... వారికి మద్దతు తెలిపే రాజకీయ పార్టీల నేతలపైన వీరు ఉక్కు పాదం మోపుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వంలో ఓ కీలక నేత అండ ఉండటమే.

అధికార అహంతో... : స్వాతంత్ర్యం రాక మునుపు నుంచే చిందేపల్లి రోడ్డు వాడుకలో ఉంది. కోళ్ల ఫారం నుంచి చిందేపల్లి మీదుగా ఈ లింకు రోడ్డు వెంకటగిరి ప్రధాన మార్గంలో కలుస్తుంది. 2016వ సంవత్సరం వరకు ఈ రహదారి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. ఆ తరువాత 2016 ఏప్రిల్ లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక జీవో ప్రకారం రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి చేరింది. కోళ్లఫారం నుంచి ప్రారంభమయ్యే ఈ రోడ్డు చిందేపల్లి మీదుగా(10కి.మీ.) వెంకటగిరి ప్రధాన మార్గంలో కలుస్తుంది. సుమారు ఐదు గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి రహదారిని ఈసీఎల్ వారు అధికార అహంతో ఆక్రమించి అడ్డంగా గోడ కట్టేశారు.

ఆదేశాలు లేకనే పరిశ్రమకు పోలీసు రక్షణ: అనాదిగా వాడుకలో ఉన్న ఓ రోడ్డును మూసేసి తమ గేటును ఏర్పాటు చేయడంలో ఈసీఎల్ యాజమాన్యానికి పోలీసులు రక్షణ కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి. తమ రోడ్డును మూసేశారంటూ ప్రైవేటు పరిశ్రమ వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగితే వారికి మద్దతుగా నిలవాల్సిన పోలీసులు బాధితులు పైనే లాఠీ ఝుళిపించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాలేదు. అసలు ప్రైవేటు పరిశ్రమకు రక్షణ కల్పించాలని అటు పోలీసు ఉన్నతాధికారి నుంచి కానీ... ఇటు రెవెన్యూ అధికారి నుంచి గాని ఎలాంటి ఆదేశాలు అందలేదని స్థానికులు అంటున్నారు. అయినా అధికారులు మాత్రం ప్రజల సమస్య పక్కన పెట్టి పరిశ్రమ నిర్వాహకులకు వంత పాడుతున్నారు.

ప్రజల ప్రాణాలతో అక్సోరా చెలగాటం: తొట్టంబేడు మండలం రౌతుసూరమాల వద్ద ఏర్పాటు చేసిన అక్సోరా పరిశ్రమ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ఈ పరిశ్రమలోని వ్యర్థాలతో రౌతుసూరమాల పరిసర ప్రాంతాల్లో వాతావరణం కలుషితం అవుతోంది. ఈ కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. నేల రంగు మారి పోతోంది. పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలపై స్థానికులు ఎన్నో పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలుష్య నియంత్రణ మండలికి కూడా రాత పూర్వకంగా తెలియచేశారు. ప్రజల నుంచి ఫిర్యాదు వచ్చినపుడు అధికారులు తాత్కాలికంగా విచారణ చేయడం... ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఆనవాయితీగా మారింది. ఈ పరిశ్రమ కారణంగా ఇక్కడ నివసించే ప్రజలు దినదిన గండంగా కాలం గడుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

సామాజిక సేవ ఏదీ...?: పరిశ్రమలు తమ పరిధిలోని గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి. విద్య, నీరు, మౌళిక వసతులు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలి. పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న పరిశ్రమల నిర్వాహకులు సామాజిక బాధ్యత గాలికి వదిలేశారు. వారి జీవన ప్రమాణాల మెరుగు పరచడానికి దోహద పడకుండా... భూమి ఇచ్చిన వారినే ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రజలకు న్యాయం చేయాల్సి ఉంది.

తిరుపతి, తిరుమలలో గంజాయి మాఫియాను అరికట్టండి : జనసేన

విశాలాంధ్ర తిరుపతి: తిరుపతి నగరంలోనే కాకుండా తిరుమల కొండపై కూడా గంజాయి మాఫియా ఆగడాలు రోజు రోజుకి పెరిగిపోతున్న తరుణంలో ఈ గంజాయి విక్రయాలకు పాల్పడి యువత భవిష్యత్తులను నాశనం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు గారికి జనసేన పార్టీ తరపున సోమవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు బాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, మునుస్వామి, రాజేష్ ఆచారి, కిరణ్ కుమార్, సుజిత్ లకు హామీ ఇవ్వడం జరిగింది.

తిరుమల పవిత్రత దెబ్బ తీయొద్దు : చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పవిత్రత దెబ్బ తీయొద్దని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష హితవు పలికారు. శ్రీకాళహస్తిలో సోమ వారం ఆమె మీడియాతో మాట్లాడారు. తిరుమలలో కొలువైన శ్రీవారిని దర్శించుకోవడం కోసం దేశ, విదేశాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారన్నారు. ఇంత పవిత్రమైన స్థలంలో గంజాయి విచ్చల విడిగా దొరకడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే తిరుమలలో గంజాయి విక్రయిస్తున్నారని ఆమె ఆరో పించారు. తిరుమలలో గంజాయి దొరకడం చూస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకో వాలన్నారు. శ్రీవారి సన్నిధిలో గంజాయి దొరకడమనేది కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లే అవుతుం దన్నారు. గతంలో కూడా ఆర్టీసీ బస్ టికెట్లపై అన్యమత ప్రచారం చేసి జగన్ రెడ్డి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. దేవస్థానం సప్తగిరి పుస్తకాల్లో కూడా జగన్ రెడ్డి అన్యమత ప్రచారం చేశారన్నారు. గతంలో కూడా తిరుమలలో మద్యం, మాంసం విక్రయాలు జరిగాయని చెబుతుండటం జగన్ రెడ్డికి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవ స్థానం అంటే ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం అవుతోందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బ తిన్నాయని చక్రాల ఉష ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. ప్రభుత్వ అసమర్థతతో యువత గంజాయికి బానిస అవుతోందన్నారు. గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నార్కోటిక్స్ బ్యూరో వార్షిక నివేదికలో పేర్కొన్నారన్నారు. ఇందుకు జగన్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సాగు జరుగుతోందని... ఈ సాగును వైసీపీ నాయకులు దగ్గర ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆరోపించారు. గంజాయి ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లో ఉండటం జగన్ రెడ్డికి సిగ్గు అనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రోజుకు టన్నుల కొద్దీ గంజాయి రవాణా అవుతోందన్నారు. గంజాయి మాఫియాకు వైసీపీ నేతలు సహకరిస్తున్నారని ఆమె ఆరోపించారు. వైసీపీ నేతల సహకారంతోనే తిరుమలలో కూడా గంజాయి విక్రయం జరుగుతోందని చక్రాల ఉష చెప్పారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తిరుమలలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఐఎన్‌టిఎస్‌ఓ నందు శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్‌లో భాగంగా ఐఎన్‌టిఎస్‌ఓ పరీక్ష నందు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఐఎన్‌టిఎస్‌ఓ పరీక్ష నందు రెండవ బహుమతి ఒకరికి, నాల్గవ బహుమతి ఇద్దరికి, ఐదవ బహుమతి ఇద్దరికి, స్పెషల్ ప్రైజ్-4, కన్సోలేషన్ బహుమతులు 33, బంగారు పతకాలు 51, బంగారు పథకంతో పాటు మెరిట్ సర్టిఫికెట్స్-41, కేవలం మెరిట్ సర్టిఫికెట్స్ 123 మొత్తం అన్ని విభాగాలలో 217 ఉత్తీర్ణులు కావడం జరిగిందని ప్రిన్సిపల్ జె.ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఎక్కువ విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఓ నందు ఉత్తీర్ణులు కావడం చాలా ఆనందించదగిన విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. ఎజిఎం శ్రీనివాసులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో డీన్ సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జిలు కల్పన, జానకీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ఎఓ సురేష్, పిఇటి మేఘన, ఐఎన్‌టిఎస్‌ఓ ఇన్‌ఛార్జి రామలక్ష్మి, ఐ.జ్యోతి, కోఆర్డినేటర్ ఎ.బాలాజి పాల్గొన్నారు.

పాగాలి భాధితులకు ఇళ్ల స్థలాలు చూపించాలి : సిపిఐ

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మండలం లో ఉన్న పేద ప్రజలకు, ఇళ్ల స్థలాలు చూపించాలని సిపిఐ జిల్లా నాయకులు జే, తులసి రాజన్ ఆధ్వర్యంలో సోమవారంరేణిగుంట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరాజన్ మాట్లాడుతూ రేణిగుంట మండలంలో ఉన్న పేద ప్రజలకు ఏర్పేడు మండలం పాగాలిలో ఇళ్ల స్థలం కేటాయించడం జరిగిందని, దాదాపు మూడు సంవత్సరాలుగా రేణిగుంట పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గానికి చెందిన 3000 మందికి పట్టాలు ఇచ్చి స్థలం చూపించకపోవడం చాలా దారుణం అన్నారు. ఇకనైనా పట్టాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ శివ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జేవి చలపతి, నాయకులు శంషాద్ , మస్తాన్ బి, రహమతుల్లా, సుబ్బలక్ష్మి, లక్ష్మి, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మాకు కేటాయించిన స్థలములలో పట్టాలను మంజూరు చేయాలని వెంకటగిరి భవన నిర్మాణ కార్మికులు జిల్లా నాయకులు ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ గారికి మరియు తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ జగనన్న కాలనీలో భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన నివేశ స్థలం పట్టాలను వెంటనే మంజూరు చేయాలి 2009 సంవత్సరములో భవనిర్మాణ కార్మికుల కు ఇచ్చిన స్థలమునకు రోడ్లు వసతి కరెంటు వసతి కల్పించన కారణంగా నీటి వసతి కల్పించని కారణంగా కొద్ది మంది మాత్రమే వాటర్ ట్యాంకర్లతో బేస్మెంటు గతంలో నియమించుకుని ఉన్నారు కొందరు శక్తి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతూ బేస్మెంట్లు వేసుకోలేనటువంటి పరిస్థితి గతంలో ఉన్నది అయితే వీటన్నిటిని సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీ పేరు మీదగా బేస్మెంట్ వేసిన ప్రతి ప్లాటును జెసిబి తో జంగిల్ క్లియరెన్స్ చేసి మరలా మీకు జగనన్న కాలనీలో ప్లాట్ ఇస్తాం అని చెప్పి నేటికీ మాకు ప్లాట్లు ఇవ్వకుండా పోవడం దారుణమని ఆయన మాట్లాడారు ఈ విషయంపై తిరుపతి జిల్లా కలెక్టర్ తో మేము మాట్లాడుతాం కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు ఇంటి పట్టాలు ఇచ్చి ప్రభుత్వం నిధులతో ఇండ్లు కట్టించేంతవరకు వదిలేది లేదు అని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామచంద్రయ్య కల్లూరు జాన్ నాయకులు పి బాలకృష్ణయ్యటౌన్ కన్వీనర్. వరుణ్ కుమార్ కాటయ్య భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- తిరుపతిలో సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - తిరుపతి : ఏప్రిల్ నెలల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసకెళ్ళాలని నేడు తిరుపతి లోని యశోదాన గరలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నష్టాలలో వున్న అదానిని గట్టెక్కించడానికి సహజ వనరులను అప్పనంగా అప్పగిస్తూ దోపిడీ చేస్తున్నారని విమర్శిం చారు.రాష్ట్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజలపై భారాలు వడే బడ్జెట్ అని,అనేక పథకాలకు నిధులు కోత విధించారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అప్పులో కొట్టి మిట్టాడుతు ందని, ఉద్యోగులకు కూడా ప్రతి నెలా జీతాలు ఇవ్వలేని స్థితిలో వుందన్నారు.రానున్నది పో రాట కాలమని,హామీల పేరుతో కేంద్ర,రాష్ట్ర ప్రభత్వాలు ప్రజల్ని మోసం చేశాయని అన్నారు.ప్రభుత్వ విధానాలకు వ్యతరేకంగా ఏప్రిల్ నెలలో రాజకీయ ప్రచార కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపడు తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్,జిల్లా కార్యదర్శివి.నాగరాజు,జిల్లకార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, ఏ.పుల్లయ్య,డి.జనార్దన్ పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు అవుదాం

-ఎన్ సీఆర్ సీ మెడికల్ ఆఫీసరు హరీష్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుదామని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర మెడికల్ ఆఫీసరు హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి, ఊరందూరు, బీవీపురం, వెలంపాడు ప్రాంతాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్యాడ్, పెన్, పెన్సిల్ అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను వినియోగదారులకు న్యాయం చేయడమే కాకుండా ప్రజా సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ఉచితంగా అందజేశామన్నారు. ప్రతి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థికి నగదు బహుమతి ప్రదానం చేయాలని నిర్ణయించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశం వినియోగిం చుకోవాలని హరీష్ రెడ్డి కోరారు. ఇక పదవ తరగతిలో విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకూడదని ఆయన సూచించారు. విద్యార్థులకు పదవ తరగతి ఎంతో కీలకం అన్నారు. పదిలో మంచి మార్కులు సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆయన కోరుకున్నారు. విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధిస్తే పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుదన్నారు. ఈ దిశగా విద్యార్థులు కృషి చేయాలని హరీష్ రెడ్డి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, మహిళా విభాగం రాష్ట్ర డిప్యూటీ ఛైర్ పర్సన్ బండారు సుచరిత, రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రసాద్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి న్యాయవాదుల బార్ అసోసి యేషన్ అధ్యక్షులుగా మాడుపూరు ప్రసాద్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సోమవారం శ్రీకాళహస్తి న్యాయవాదుల బార్ అసోసియేషన్ రూము నందు ఎన్నికల ప్రధాన అధికారి కె.ఉదయ్‌నాథ్, సి.సుబ్ర మణ్యం, జి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరిగింది. ప్రెసి డెంట్‌గా మాడుపూరు ప్రసాద్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా వి.మల్లిఖార్జునయ్య, సెక్రటరిగా కె.కమల్‌కుమార్, జాయింట్‌సెక్రటరిగా ఎం. చంద్ర, ట్రెజరర్‌గా డి.శశికుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్‌గా కంతా ఉదయ్‌కుమార్‌లు నామినేషన్ దాఖలు చేయగా, పోటీ లేనందున అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మన వెంకటగిరి-మన కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : సోమవారం రాపూరు మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్ను బాలకృష్ణ రెడ్డి స్వర్గస్తులైనందున వారి స్వగృహంకు వెళ్ళి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడుతో కలిసి నివాళీలు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వీరితో పాటు రాపూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, డక్కిలి మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు పులుకొల్లు రాజేశ్వరరావు, రాఘవరెడ్డి, శివరామకృష్ణ, యూనిట్ ఇంఛార్జీలు పచిగర్ల రత్నం, బొమ్మిరెడ్డి రవీంద్ర రెడ్డి, షేక్ ముక్తార్, రమణమ్మ, చిట్టెపు చలపతి,మండల నాయకులు భాస్కర్, అహ్మద్, సాయి,శివారెడ్డి, పెంచలయ్య, రమేష్, పరందామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, రామచంద్రాపురం, డక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా



ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం

- జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఆశయం అని జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 13 సంచార 104వైద్య వాహనాలను కేటాయించిన వాహనాలను సోమవారం జిల్లా సచివాలయం ప్రాంగణం లో జడ్పీ చైర్మన్,జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, లతో కలసి జెండా ఊపి ప్రారంభించారు.జెడ్ పి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ముఖ్యమంత్రి దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఇందులో భాగంగా నేడు జిల్లాకు వచ్చిన 104 వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాల ద్వారా వైద్యులు గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, వైద్య చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు.చిత్తూరు ఎం ఎల్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో రాష్ట్రంలోని గ్రామాలలో గల ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించే విధానాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ఈ విధానం ద్వారా ప్రజలు ఆనందంగా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు.జే సి వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ అనేక సంస్కరణలను ఇవ్వడం జరిగిందని, ప్రజలకు సత్వరమే వైద్య సేవలను అందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ డా. ప్రకాశం, డి సి హెచ్ ఎస్ నాయక్, డి ఐ ఓ డా. రవి రాజు, డి పి ఎం ఓ డా. శ్రీనివాస రావు, ఆర్ బి ఎస్ కే జిల్లా కో ఆర్డినేటర్ డా. సుదర్శన్, 104 నోడల్ అధికారి సందీప్, జిల్లా మేనేజర్ ప్రతాప్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు 349 అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సంస్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా సచివాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా 3 49 అర్జీలు అందాయి.స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు .సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఇందులోమొత్తం. 349 అర్జీలు రాగా,ఇందులోరెవెన్యూ శాఖకు సంబంధించి 225 ఉన్నట్లు అధికారులు వివరించారు. అలాగే జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్పందనలో భాగంగా పలు సమస్యలపై వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం కొనసాగింది.

కుప్పంలో ఇంటి స్థలాల సేకరణ పనులు వేగవంతం చేస్తాం

విశాలాంధ్ర -చిత్తూరు: కుప్పం ప్రాంతంలో ఇంటి స్థలాల కు సంబంధించి భూ సేకరణ పనులు త్వరగా పూర్తి చేస్తామని జాయింట్ కలెక్టర్.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు ఎమ్మెల్సీ భరత్, రేస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ లు కుప్పంలో పేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి విన్నవించారు .ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కుప్పం పరిసర ప్రాంతాల్లో ఇంటి స్థలాల కోసం పలువురు దరఖాస్తు చేయడం జరిగిందని, అర్హులైన వారిని గుర్తించి వారికి స్థలం పరిశీలించి ఎంపిక చేసి పంపిణీకి చర్యలు చేపట్టడం జరుగుతుందని జెసి వారికి హామీ ఇచ్చారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తాం

-ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో లతబాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి ప్రతిష్టాత్మకంగా తీసుకోచ్చిన సామాజిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి కృషి చేస్తామని అభివృద్ధి కమిటీ సభ్యుడు, ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం సామాజిక ఆరోగ్యకేంద్రం(సీహెచ్ఎస్)లో ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సౌకర్యాలు అందించడానికి 50 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూస్తామని పేర్కొన్నారు. అలాగే వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉంటూ నిర్లక్ష్యం వహించకుండా వైద్య సేవలు అందిస్తూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్య సేవల కొరకు అత్యవసరంగా కావల్సిన మల్టీ చానల్ మానిటర్లు, బ్లడ్ ప్రెజర్ ఆపరేటర్లు వంటి కావాల్సిన ఇతర పరికరాలు కావాలని హెచ్ఎస్ ను కోరగా అభివృద్ధి కమిటీ అందుకు ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆస్పత్రుల అభివృద్ధి సొసైటీ కన్వీనర్ డాక్టర్ బాగ్యలక్ష్మి,సొసైటీ సభ్యులు మోహన్ మురళీ,ధనంజయవర్మ,అలాగే వికాస్ పార్మసిస్టు వరలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - కుప్పం: మున్సిపాలిటీ పరిధిలోని బాయ్స్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా బాయ్స్ హై స్కూల్ , గర్ల్స్ హై స్కూల్ లలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ,విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ పరీక్ష సామాగ్రిని ప్రదానం చేశారు. వచ్చే నెల మూడో తేదీ నుండి జరిగే పబ్లిక్ పరీక్షలకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బావి తరాలకు భారతదేశ నిర్మాణాభివృద్ధికి మీ చదువు ఎంతో అవసరం అని తప్పకుండా వుత్తమ ఫలితాలు వచ్చేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులై మొదటి, రెండవ, మూడవ ర్యాంకు తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమానం అందిస్తానని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవి రెడ్డి, కార్మిక నాయకులు, వార్డు కౌన్సిలర్ రంగన్న, వార్డు కౌన్సిలర్లు గణపతి, అరవింద్ , ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కుమ రేషన్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్ భాష , మున్సిపల్ అధికార ప్రతినిధి ఇంతియాజ్ , రాజా,రాము,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గృహసారధులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి

- వైకాపా ప్రజాప్రతినిధులు సూచన

విశాలాంధ్ర - చౌడేపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గొప్ప సంకల్పంతో రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న గ్రామ,వార్డు సచివాలయాలకు గృహసారథులు నియమించారన్నారు .గృహసారథులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని,ముఖ్యంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేవిధంగా చర్యలు తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు,నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లె మండల పరిధిలోని ఏ.కొత్తకోట,దుర్గసముద్రంచారాల,ఆమినిగుంట, చౌడేపల్లి,వెంగళపల్లి, కొండామర్రి,గడ్డంవారిపల్లి,పరికిదొన,పంచాయతీలో సచివాలయాల గృహ సారధులు,చేర్పులు, మార్పులను చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి,మునితుకారాం,సచివాలయాల మండల కన్వీనర్,రుక్మిణ మ్మ,జడ్పిటిసి సభ్యులు ఎం.దామోదర్ రాజు,ఎంపీపీ గాజుల రామ్మూర్తి,వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్రా రెడ్డి,బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ మిద్దింటి శంకర నారాయణ,పాలఏకరి సంఘం స్టేట్ డైరెక్టర్ లడ్డు రమణ,మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,మండలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి మంత్రి పెద్దిరెడ్డి గృహసారదులుగా నియమించడం జరిగిందన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికలకు ఇప్పటి నుండే సమాజం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పం చులు షఫీ,హరి నాథ్,ఓబుల్ రెడ్డి,రవికుమార్,ఎంపీటీసీ సభ్యులు,చిన్నప్ప,మురళి ,మణి,హను మంత్ రెడ్డి,శంకర్ రెడ్డి, గోవింద్,వినోద్,మంజునాథ రెడ్డి,శంకరప్ప,నందా,నాగభూషణం రెడ్డి,సచి వాలయం మండల కన్వీనర్లు ,గృహసారుధులు ,వాలంటీర్లు, వైఎస్ఆర్సి పి నాయ కులు,కార్యకర్తలు,అభిమానులుపాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే

మోడీ, జగన్‌లు భారీ మూల్యం చెల్లించాల్సిందే

- ఎస్.నాగరాజన్, టి.. జనార్ధన్‌లు హెచ్చరిక
- కలెక్టర్ ఎదుట సిపిఐ దీక్షలు

విశాలాంధ్ర -చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలో దాచివేత ధోరణి ప్రదర్శిస్తూ, నేడు ఎత్తు తగ్గించి రాయలసీమ ప్రజానీకానికి నీటి కరువును సృష్టిస్తున్న ప్రధాని మోడీ ,ముఖ్యమంత్రి జగన్ లు ప్రజల చీత్కారానికి గురిగాక తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజన్, సహాయ కార్యదర్శి టి. జనార్ధన్‌లు హెచ్చరించారు . సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడాన్ని నిరసిస్తూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజ్ ,జనార్ధన్లు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్రమే నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాలలోపు పూర్తి కావల్సి వుండగా నేటికి నత్తనడకన సాగడం దుర్మార్గమ న్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో అలసత్వం, రాష్ట్ర ప్రభుత్వం కేసులకు భయపడి గట్టిగా నిలదీయలేకపోవడంతో నే ప్రాజెక్టు కుంటు పడుతోం దని పేర్కొన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో త్వరిత గతిన పూర్తిస్థాయిలో చేపట్టాల్సిన ప్రాజె క్టును హఠాత్తుగా నేడు 150 అడుగుల ఎత్తు నుండి 130 కు తగ్గించడం వల్ల ఈ ప్రాజెక్టు ఉనికే కోల్పో తుందని తెలిపారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గితే జాతీయ ప్రాజెక్టు, కేవలం రిజర్వాయర్ గా మారి నీటి సరఫరా లేక రాయ లసీమకు, ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల వల్ల భూములు ,ఇల్లు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకునేందుకు సైతం ముందుకు రాకపోవడం పేద ప్రజలు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లెక్క లేని తనం గా మారిందని వాపోయారు . కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల మొదటి నుండి వివక్ష కొనసాగిస్తుందని దానికి పరాకాష్టగా నేడు పోలవరం ఎత్తు తగ్గించే కుట్ర లు పన్ను తోందని దయ్యబట్టారు. రాష్ట్రం నుండి గెలిచిన ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదపక పోవడం పైపెచ్చు కేంద్రానికి అన్ని విషయాల్లో లొంగిపోవడం వల్లనే రాష్ట్రం అన్ని రంగాలలో దయనీయంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం తగ్గించే ఆలోచన మానుకొని యధావిధిగా కొనసాగించాలని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని లేనిచో భవిష్యత్తులో ప్రజల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో చిత్తూరు పట్టణ కార్యదర్శి వి. సి గోపీనాథ్ , మణి,సత్యమూర్తి,జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల సుబ్రహ్మణ్యం, దాసరి చంద్ర, జీ.డి నెల్లూరు కార్యదర్శి మార్కండేయులు, ఐరాల మండలం నాయకులు సంగీతం గుర్రప్ప, బంగారు పాల్యం మండల నాయకులు రామమూర్తి, ఇరాల మండల నాయకులు హరినాథ్,రఘు , బాలజిరావు, జయలక్ష్మి విజయ గౌరీ, జమీలబి, రమాదేవి ,కుమారి, నాగమ్మ,గోవిందమ్మ ,బాలాజీ రావు, రమేష్ ,వెంక టేశు నాయుడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలి: జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: పోలీసులు సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి అన్నారు. సోమవారం కార్వేటినగరం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై స్నేహపూర్వకంగా మెలుగుతూ నేరాల సంఖ్యను తగ్గించాలని ఆదేశించారు. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాలను అరికట్టాలన్నారు. హెల్మెట్ వాడకంపై వాహన చోదకులకు అవగాహన కల్పించి ప్రమాదాల్లో మృత్యువాత పడకుండా చూడాలన్నారు. అదే విధంగా వేసవి దృష్ట్య రాత్రి పూట ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి చోరీలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కార్వేటినగరం సర్కిల్ పరిధిలో నేరాలు సంఖ్య తగ్గుముఖం పట్టిందని, సీ.ఐ చంద్రశేఖర్, ఎస్.ఐ దస్తగిరిని అభినందించారు. అలాగే గత నెల శ్రీరంగరాజపురం మండలం క్షీరసముద్రం వద్ద జరిగిన భారీ చోరీ కేసును త్వరగ చేదించినందుకు డీఎస్పీ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, సీ.ఐ చంద్రశేఖర్ ను అభినందించారు. ఎస్పీ వెంట పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

జన సంచారంలోకి క్రిష్ణ జింక

విశాలాంధ్ర -కార్వేటినగరం: వేసవి సంభవించడంతో తాగునీటి కోసం జనవాసాల్లోకి క్రిష్ణ జింగ వచ్చిన సంఘటన మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయానికి కూత వేటులో ఉన్న బీసీ కాలనీలో చోటు చేసుకుంది. ఆటవీశాఖ అధికారి చంద్రశేఖ కథనం మేరకు వివరాలిలా... అటవీ ప్రాంతం నుంచి తాగు నీటి కోసం గ్రామానికి వచ్చిన క్రిష్ణ జింకను వీధి కుక్కలు దాడికి యత్నించడంతో జింక ఓ ఇంటి ఆవరణానికి చేరుకుంది. దీంతో ఆ కుటుంబ సభ్యులు చూసి పంచాయతీ ఈవో పీఎస్ మణికి సమాచారం అందించడంతో స్పందించిన పంచాయతీ ఈవో అక్కడికి చేరుకుని సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం అందించారని ఎర్వో తెలిపారు. దీంతో క్రిష్ణ జింకను కుప్పాని గుంట అటవీ ప్రాంతంలో వదిలి పెట్టినట్లు పేర్కొన్నారు.

మహిళలకు మంచి ఉపాధి నిచ్చేది టైలరింగ్

- డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు: మహిళలకు ప్రస్తుత పరిస్థితుల్లో మంచి ఉపాధినిచ్చేది టైలరింగ్ అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు 45 రోజులు పాటు టైలరి ంగ్ లో శిక్షణ ఇవ్వడం జరిగింది. సోమవారం శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు డిఆర్డిఏ పిడి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ డి ఆర్ డి ఏ, జిల్లా యువజన శాఖ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని దీన్ని సంఘ సభ్యులు సద్విని చేసుకోవాలన్నారు. ప్రస్తుతం టైలరింగ్ ద్వారా అనేకమంది మహిళలు రాణిస్తున్నారని, టైలరింగ్ లో మంచి మెలకువలను నేర్చుకుంటే సులభతరంగా ఉపాధి పొందవచ్చు నని తెలిపారు. ప్రస్తుతం టైలరింగ్ రంగానికి మంచి డిమాండ్ ఉందన్నారు. డిఆర్డిఏ యువజన శాఖ ద్వారా టైలరింగ్ లో శిక్షణ పొంది అన్ని అర్హతలు ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులకు పీఎంఈజీపి పథకం ద్వారా కుట్టు మిషన్లు ఇతర సామాగ్రి కోసం రుణాలు అందించే అవకాశం ఉందన్నారు. పీఎంఈజీ పి పథకం ద్వారా అర్హత లేని సంఘ సభ్యులకు డి ఆర్ డి ఏ ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. స్వయం సహాయక సంఘ సభ్యులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ఏపీఎం ఖాదరవల్లి ఇతర అధికారులు పాల్గొన్నారు.

దళిత బిడ్డ హత్య కాబడితే న్యాయం చేయరా

- మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల ముందట మండలంలోని మంగళం కాలనీకి చెందిన దళిత బిడ్డ శ్రీనాథ్ అనే యువకుడు అనుమానాస్పద రీతిలో హత్య కాబడితే పోలీసులుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు పోలీసులు ఇంతవరకు దీనిపై ఎలాంటి విచారణ చేయడం లేదన్నారు ఒక తల్లికి బిడ్డ చనిపోతే న్యాయం చేయరా అంటూ విమర్శించడం జరిగింది శ్రీనాథ్ తన తల్లిదండ్రులకు జీవన ఉపాధిగా ఉన్న అతను చనిపోతే వారి తల్లిదండ్రులు దిక్కుముక్కు లేకుండా తీవ్ర నిరాశతో సచ్చి బతుకుతూ జీవనం సాగిస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు దళితుల ఓట్ల కోసం పాకులాడుతారు గాని చనిపోయి ఐదు నెలలైనా ఏ నాయకుడు గాని ఏ అధికారి గాని వారి కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదని పేర్కొన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి శ్రీనాథ మృతికి గల కారుకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఆ కుటుంబానికి న్యాయం చేయకపోతే అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రెడ్డప్ప భాస్కర్ మంజు ఈశ్వర్ జయప్ప అమరావతి గిరిజమ్మ గంగులప్ప జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మాజీ అధ్యక్షులు మృతికి యుటిఎఫ్ నేతల నివాళి

విశాలాంధ్ర- పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలం మంగళంపేట కు చెందిన విశ్రాంత ప్రధానో పాధ్యాయులు, యుటిఎఫ్ మాజీ అధ్యక్షులు ఆర్ముగం పెళ్లై సోమవారం మృతి చెందారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి .వి రమణ జిల్లా కార్యదర్శి ఈశ్వర సురేంద్ర, సీనియర్ నాయకులు రాధాకృష్ణ ,పులిచెర్ల మండలం యుటిఎఫ్ నాయకులు నానికా నాయక్, భాను ప్రకాష్, రఫీ ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, కృష్ణయ్య నివాళులర్పించారు.

పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని టీ వడ్దూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో జరుగుతున్న పొలంబడి కార్యక్రమం రైతు భరోసా కేంద్రం సిబ్బందితో నిర్వహించారు. అందులో భాగంగా టీ వడ్దూరు పంచాయితీలో కంబిరెడ్డి పొలంలో జరుగుతున్న పొలంబడి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఏ విధంగా జరుగుతుందని రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తెలియజేశారు. 14 వారాలు జరిగే ఈ పొలంబడి కార్యక్రమంలో ఇప్పటికే 8 వారాలు జరిగినందున వాటి వివరాలు తెలియజేసి పొలం పరిసరాల విశ్లేషణ పై అవగాహన కల్పించి రైతు భరోసా కేంద్రం సిబ్బంది స్వయంగా పొలంలో దిగి సేకరించిన కీటకాలు పంటకు మేలు చేసే మిత్ర పురుగులను శత్రు పురుగులు గమనించిన విషయాలను చార్ట్స్ నందు చిత్రీకరింప చేసి పొలం పరిసరాల విశ్లేషణపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొలంబడి వరి పంట ప్రస్తుతానికి ఆరోగ్యంగా ఉన్నందున ఎలాంటి పురుగు మందులు పిచికారి అవసరం లేదని పొలంలో జిగురు అట్టలు పెట్టడం ద్వారా చీడ పీడలు నివారణపై రైతులకు ఏవో సంధ్య అవగాహన కల్పించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరు, పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్ఎస్ఎంఎంపరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కృషిత శ్రీ,రమ్యలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు.ఆయన వెంట ఎంఈఓ సిద్ధిరామయ్య,హెచ్ఎం సూర్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర- పులిచెర్ల - కల్లూరు:- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సర్పంచ్ ఎస్ ఏ షూకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. ఎస్. రెడ్డి ప్రకాష్, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు అన్నారు. పులి చెర్ల మండలం కల్లూరు పంచాయతీలో సోమ వారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షౌకత్, అలీ భాయ్, నజీర్, నిషార్, న్యాంయ్ తుల్లా, బావాజీ, శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సార ధులు, వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అంగన్వాడి సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం పై అంగన్వాడి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం పోషకాహారంతో కలిగే లాభాలు ఆరోగ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణమ్మ, సర్పంచ్ రాణి, సూపర్వైజర్లు విజయలక్ష్మి ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యతో బంగారు భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:-విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని హెచ్ఎం సూర్యనారాయణ అన్నారు. పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్స్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థినిలు కుషిత ,రమ్యకు సోమవారం పాఠశాలలో విద్యార్థులకు ప్రశంస పత్రం జ్ఞాపికను హెచ్ఎం సూర్యనారాయణ, ఉపాధ్యాయులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు గుర్తింపు రావడానికి విద్యలో రాణించినప్పుడు సమాజం తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పథకం ప్రకారం పలమనేరు డిపో నిర్వీర్యం

- పలమనేరు పరిరక్షణ సమితి ఆవేదన

పలమనేరు - విశాలాంధ్ర : క్రమక్రమంగా పలమనేరు ఆర్టీసీ డిపోలో ఉన్న బస్సు సర్వీసులను రద్దు చేస్తూ పలమనేరు ఆర్టీసీ డిపోను నిర్వీర్యం చేస్తున్నారని పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు ఆరోపించారు. చిత్తూరు జిల్లా ప్రజా రవాణా అధికారిని చిత్తూరు నందు కలిసి రద్దు చేసిన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని అదేవిధంగా వేలూరు తిరుపతి మరియు బెంగళూరు నగరాలకు పలమనేరు డిపో నుండి బస్సు సర్వీసులు నడుపుటకు చర్యలు తీసుకోవాలని ఉదయం వేళల్లో తిరుపతి రుయా స్విమ్స్, వేలూరు సీఎంసి హాస్పిటల్ కి చికిత్స కొరకు వెళ్లే వారికి కూడా బస్సులు లేకుండా పోవడం బాధాకరమని ఇటువంటి సర్వీసులు మళ్లీ నడపాలని వీరు డిమాండ్ చేశారు. అట్లు లేని యెడల ప్రజా భాగస్వామ్యంతో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి నరసింహులు దమనమని, నారాయణ, నారాయణ, సన్నీ రాజు, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, వెంకటాచలపతి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తల్లి ముద్దుబిడ్డ నిరంతర భాషా సేవకుడు పి.తులసీనాధం నాయుడు

పలమనేరు - విశాలాంధ్ర : తెలుగు తల్లి ముద్దుబిడ్డ పైనేని తులసీనాదం నాయుడు నిరంతరం సాహితీ యజ్ఞం చేస్తూ తెలుగు భాష సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. చిత్తూరు జిల్లా గంగవరం మండలంలోని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న పీ. తులసి నాదం నాయుడు శ్రీరంగ రాజపురం మండలం ఆరిమాకులపల్లె గ్రామంలో చిన్న బుచ్చినాయుడు, మునెమ్మ దంపతులకు ఐదవ సంతానంగా జన్మిం చాడు. చిన్న నాటి నుండి తెలుగు భాష పట్ల మక్కువతో ఉండేవాడు. ఆ మక్కు వతోనే 2012 లో పలమనేరులో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించాడు. ఆరోజు నుంచి నిరంతరం భాషా సాహిత్య కార్యక్ర మాలు నిర్వ ర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం వందలాదిమంది కవులు, రచయి తలను వివిధ సందర్భాలలో కార్యక్రమాలకు ఆహ్వానించి సత్కరించారు. ముఖ్యంగా పిల్లల్లో తెలుగు భాష, సాహిత్యం పట్ల అభిరుచిని కలిగించడానికి కార్యక్ర మాలు, పోటీలు నిర్వహించి వేలాది మంది పిల్లలకు పుస్తకాలను బహుమ తులుగా అందివ్వడంతో బాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహు మతులు అందించారు. తన శ్రీమతి పుష్ప సహకారంతో 50 లక్షల రూపా యల విలు వగల కళా మందిరాన్ని ఇంటి వద్దనే నిర్మించుకొని నిరంతరం భాషా, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి మన్ననలను అందు కుంటున్నారు. వందలాది పిల్లలు 100కు పైగా పద్యాలు చెప్పగలిగే టట్లు తయారు కావడానికి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ద్వారా పి. తులసీనాధం నాయుడు చేసిన కృషి, పట్టుదలే కారణం. ఇలా తన జీతం, జీవితం మొత్తం ఇలాంటి వాటికే వెచ్చిస్తూ తెలుగు తల్లి సేవలో తరిస్తున్నారు.

28న ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ అదాలత్ : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 28 న ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, విజయవాడ వారు జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 11 గంటల నుండి నిర్వహించనున్నారని ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పెన్షన్ అదాలత్ కార్యక్రమంలో ప్రభుత్వ పించన్లు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటి, ఫ్యామిలీ వెల్ఫేర్ రిటర్న్స్, మిస్సింగ్ క్రెడిట్స్ వంటివి పరిష్కరింపబడతాయని ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

ఉత్తమ హరిత పాఠశాలలకు కలెక్టర్ అభినందన

- విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నేడు వాతావరణ మార్పులు పర్యావరణ అసమతుల్యత వలన అనేక విపత్తులు సంభవిస్తున్నాయని, విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో పర్యావరణ అంశాలను గురించి నేర్చుకోవాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ కు నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ మరియు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్ లో తిరుపతి జిల్లా నుంచి అత్యధికంగా 6 పాఠశాలలు ఉత్తమ హరిత పాఠశాలలుగా అవార్డును పొందిన నేపథ్యంలో వారికి ధ్రువ పత్రాలను జిల్లా కలెక్టర్, జేసి డి కే బాలాజీ తో కలిసి అందచేశారు. ఉత్తమ హరిత పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రీన్ కోర్ టీచర్స్ మరియు విద్యార్థులను వారు అభినందించారు.నీరు, గాలి, ఆహారము, వ్యర్థాల నిర్వహణ, జీవవైవిద్యత, శక్తి అనే అంశాలలో విద్యార్థి టీమ్ లు కృషి చేసి వాటి వివరాలను ఆన్లైన్ లో నమోదు ఆధారంగా గ్రీన్ స్కూల్ లను ఎంపిక చేస్తారని డి ఈ ఓ శేఖర్ కలెక్టర్ కు వివరించారు.జిల్లాలో ఎంపిక కాబడిన ఆరు హరిత పాఠశాలల వివరాలు 1. జడ్.పి.హెచ్.ఎస్ కమ్మ కండ్రిగ 2 జడ్.పి.హెచ్.ఎస్ అంజూరు 3. జడ్పీహెచ్ఎస్ కల్లి వెట్టు 4. కేజీబీవీ ఎర్రవారిపాలెం 5. జడ్.పి.హెచ్.ఎస్ (బాలికలు) నారాయణవనం 6. జడ్పీహెచ్ఎస్ (బాలికలు)చంద్రగిరి ఈ కార్యక్రమం లో ఎన్జీసీ స్టేట్ కోఆర్డినేటర్ నీలకంఠయ్య మరియు జిల్లా కోఆర్డినేటర్ కే హరి శంకర్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోండి

-బీసీ వెల్ఫేర్ ఆఫీసరు చంద్రశేఖర్

విశాలాంధ్ర-తొట్టంబేదు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని శ్రీకాళహస్తి డివిజను వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఎస్. చంద్రశేఖర్ అన్నారు. తొట్టంబేదు మండల పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో సోమవారం పదవ తరగతి విద్యా ర్థుల కోసం సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా చంద్రశేఖర్ హాజర య్యారు. పదవ తరగతి విద్యార్థులు శాస్త్రో క్తంగా సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థులు మొదటి నుంచి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలన్నారు. ఇలా చేయడం వలన వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానా లు అలంకరిస్తే తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ఉంటుం దన్నారు. ఇక పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఏకాగ్రత కోల్పోకూడదని ఆయన సూచించారు. ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని కోరుకున్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి వసతి గృహానికి మంచి పేరు తేవాలన్నారు. కాగా ఏపీ బీసీ సంఘం తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్, రాయలసీమ అధ్యక్షులు వాసుకుమార్, గోపాల్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజే శారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారిణి ఎన్.విజ యకుమారి, వార్డెన్లు రామయ్య, క్రాంతికిరణ్,సిబ్బందిరేణుక,గురవమ్మ,అన్నపూర్ణ పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్స్ సిబ్బందికి మెడికల్ చెకప్

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందికి సోమవారం మెడికల్ చెకప్‌లు జరిగాయి. టాస్క్ ఫోర్స్ డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలోని పోలీస్ యూనిట్ ఆసుపత్రిలో చెకప్ లు జరిగాయి. డీఎస్పీ, ఆర్ ఐ, సీఐలు, ఆర్ ఎస్ ఐలు, కానిస్టేబుళ్లు, కూం బింగ్ స్టాఫ్ లకు ఫిట్ నెస్ పరీక్షలు నిర్వహి ంచారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత అవసర వైద్య సలహాలు అందజేశారు. అడవుల్లో కూం బింగ్ చేసే సిబ్బందికి ముందుగా తీసుకో వాల్సినజాగ్రత్తలు గురించి వివరించారు. డీఎస్పీమురళీధర్మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మెడికల్ చెకప్‌లు సిబ్బందికిచేయడంఆనవాయితీఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐసురేష్‌కుమార్ రెడ్డితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాలను మంజూరు చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి ఆధ్వర్యంలో మాకు కేటాయించిన స్థలములలో పట్టాలను మంజూరు చేయాలని వెంకటగిరి భవన నిర్మాణ కార్మికులు జిల్లా నాయకులు ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ కి మరియు తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ జగనన్న కాలనీలో భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన నివేశ స్థలం పట్టాలను వెంటనే మంజూరు చేయాలి 2009 సంవత్సరములో భవనిర్మాణ కార్మికుల కు ఇచ్చిన స్థలమునకు రోడ్లు వసతి కరెంటు వసతి కల్పించన కారణంగా నీటి వసతి కల్పించని కారణంగా కొద్ది మంది మాత్రమే వాటర్ ట్యాంకర్లతో బేస్మెంటు గతంలో నియమించుకుని ఉన్నారు కొందరు శక్తి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతూ బేస్మెంట్లు వేసుకోలేనటువంటి పరిస్థితి గతంలో ఉన్నది అయితే వీటన్నిటిని సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీ పేరు మీదగా బేస్మెంట్ వేసిన ప్రతి ప్లాటును జెసిబి తో జంగిల్ క్లియరెన్స్ చేసి మరలా మీకు జగనన్న కాలనీలో ప్లాట్ ఇస్తాం అని చెప్పి నేటికీ మాకు ప్లాట్లు ఇవ్వకుండా పోవడం దారుణమని ఆయన మాట్లాదారు ఈ విషయంపై తిరుపతి జిల్లా కలెక్టర్ గారి తో మేము మాట్లాడుతాం కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు ఇంటి పట్టాలు ఇచ్చి ప్రభుత్వం నిధులతో ఇండ్లు కట్టించేంతవరకు వదిలేది లేదు అని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామచంద్రయ్య ,కల్లూరు జాన్,నాయకులు పి బాలకృష్ణయ్య. టౌన్ కన్వీనర్. వరుణ్ కుమార్ కాటయ్య భాష తదితరులు పాల్గొన్నారు.

ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- సత్యవేదు: జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి సంబంధించి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులు చెప్పారు.నాలుగో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ లోపు వంద రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అయితే ఎస్సీ,ఎస్టి విద్యార్థులు 2010 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 2014 ఆగస్టు 31 లోపు జన్మించి ఉండాలన్నారు.అలాగే బిసి,ఓసి విద్యార్థులైతే 2012 సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి 2014 ఆగస్టు 31 లోపు జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.16వ తేదీ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేవారు హెచ్టీటీపిఎస్.// ఎంజెపిఏపిబిసి డబ్ల్యూఆర్ఈఐఎస్. ఏపీసిఎఫ్ఎస్ఎస్ఇన్. వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.మరిన్ని వివరాల కోసం 98661 36021 మొబైల్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోలవరంకు అన్యాయం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి కలెక్టర్ ఆఫీస్ సోమవారం ఉదయం 11 గంటలకు పోల వరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడాన్ని నిరసిస్తూ కలెక్టర్ ఆఫీస్ గేట్లు ముందర సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టువం టి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును కేంద్రం పదే పదే అన్యాయం చేస్తూ ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పకుండా చోద్యం చూస్తూ ఉం డడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు పోలవరం ప్రాజెక్టు ఎత్తుని 135 అడుగు లకు తగ్గిస్తూ అక్కడ 92 టీఎంసీల నీటి నిల్వను ఏ రకమైన మన రాష్ట్రానికి ఉపయోగ పడదని ఆవేదన వ్యక్తం చేశారు దీనివలన ప్రత్యేక రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాం తాలు ఘోరంగా దెబ్బతింటా యని తెలియజేశారు గతంలోనూ రాజకీయ పార్టీలు ఇంజనీర్లు నిపుణులతో పోలవరం ప్రాజెక్టు 156 అడుగులు ఎత్తు 196 ఆరు టీఎంసీల నీటి నిల్వ కు ప్రాజెక్టుకు ప్రతిపాదన వివరించారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టు ఎత్తుని తగ్గిస్తున్నా యని దీనివలన రాష్ట్రానికి తీవ్రం నష్టం వాటిల్లుతుందని చెప్పారు ఇప్పటికైనా పోలవరం ప్రాజెక్టు పునరుద్ధ రణకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి నోరు విప్పి ప్రతిపక్షాలను మొత్తం ఐక్యత పరిశీ కేంద్ర ప్రభుత్వాన్ని మెడలో ఉంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రాబోయేటువంటి ఎన్నికల్లో కచ్చితంగా ప్రాజెక్టు ఇబ్బందుల్ని పేద ప్రజలు గుర్తిస్తారని అదే కాకుండా రాయలసీమ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీటి తాగునీటి సమస్యలు పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నంపెంచలయ్య ,విశ్వనాథ్ నదియా ఉదయ్ కుమార్ సిపిఐనగరనాయకులు కేవైరాజా ,శివ నాగరాజు మోహన్ రెడ్డిరజాక్‌ప్రమీల విజయ పార్వతిజ్యోతిలాజర్‌ఏపీబాల, మునికృష్ణ, సురేష్, అలివేలు, అఖిల, రవి, సూరితదితరులు పాల్గొన్నారు.

పేదల భూములను అధికారులు కాపాడాలి: సిపిఐ,జనసేన

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా సత్యవేదు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం పెద్ద పాండురు పంచాయతీలో చేరిన సుబ్బానాయుడు కండ్రిగ లోని పేదల భూములను అధికారులు కాపాడాలని సిపిఐ జనసేన ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ మాట్లాడుతూ స్థానికులకు 60 సంవత్సరాల క్రితం ఇచ్చిన పట్టాలను పురావస్తు శాఖ వారు ఇవి మా భూములు అని మీరు ఇల్లు స్థలాలు పొలాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని స్థానికులను వేధిస్తుంటే స్థానికులకు పట్టాలి ఇచ్చినటువంటి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలబడకుండా పురావస్తు శాఖ వారికి మద్దతు తెలియజేయడం చన సోషనీయమని ఆ భూములను పేదలు చెట్టు పుట్ట కొట్టి సాగులోకి తెచ్చుకొని సంవత్సరాలు తరబడి సాగు చేస్తున్నారని అదే గిరిజనుల 100 కుటుంబాలు ఇల్లు కట్టుకొని జీవిస్తున్నారని అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఆ భూములను ఏర్పాటు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకఅంగ ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీ కూడా ఆ భూములలో ఏర్పాటుచేసి గృహాలు నిర్మించడం జరుగుతా ఉందని ఆ భూములను తమిళనాడు నుంచి వచ్చి మేము పురావస్తు శాఖ అధికారులు మని భూములు ఖాళీ చేయాలని పేదలపై దౌర్జన్యం చేస్తున్నారని స్థానిక అధికారులు పేదలకు అండగా నిలబడి వారు ఇచ్చినటువంటి పట్టాలను వారి రికార్డు వరంగా పేదలకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా,సంయుక్త కార్యదర్శి, తడ, శ్రీనివాసులు, ఆ సందర్భంలో మాట్లాడుతూ స్థానికులు కష్టపడి సాగు చేసుకున్న భూములను స్థానికులకు ఇవ్వాలని నిరుపేదలేనటువంటి గిరిజన ఇల్లు వారికి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సంవత్సరాలు పొడవున ఇల్లు కట్టుకొని భూములను సాగు చేసుకుంటూ అనివిస్తున్నటువంటి పేద వారిని ఖాళీ చేయమంటే వాళ్ళు ఎక్కడికి వెళ్లాలని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో,సిపిఐ,మండల కార్యదర్శి, కే తరుణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు, మురళి, జనసేన పార్టీ నాయకులు, సాగర్, తేజ, గ్రామస్తులు, మునస్వామి, ధనుంజయులు, సుబ్రహ్మణ్యం, వసంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవతోనే సంతృప్తి : కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేదు: సమాజ సేవతోనే మనిషికి సంతృప్తి ఉంటుందని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. జాతీయ వినియో గదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు సూచనల మేరకు సోమవారం ఆయన తొట్టంబేదు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా క్రీడల్లోగెలు పొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ఉచితంగా అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్యాడ్, పెన్, పెన్సిల్ వంటి వస్తువులు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి కలవగుంట భరత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మనిషికి సహాయం చేసే గుణం ఉండాలన్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం... పేదలకు సేవ చేయడం అనేవి మనిషికి సగుణాలు అన్నారు. అందుకే తాను గత కొన్నేళ్లుగా తొట్టంబేదు మండలంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, యువతకు క్రీడా సామాగ్రి అందజేయడం, పేదలకు సామాజిక భద్రతా పింఛన్లు ఇవ్వడం, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సేవా కార్యక్రమాలను శ్రీకాళహస్తి మండలానికి కూడా విస్తరింప చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాను ఎన్ సీఆర్ సీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా భరత్ యువసేన ఆధ్వర్యంలో రాంబట్లపల్లి, కాసరం, రామచంద్రాపురం, పిల్లమేడు, చియ్యవరం, కొండరాజు పల్లి, పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునెమ్మ, ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, ఉపాధ్యాయులు చెంచయ్య, మస్తాన్ రావు, రమాదేవి, శ్రీకర్, జయసింహ, మునీశ్వర్ రెడ్డి, ఢిల్లీ బాబు, భారతి, గ్రామ పెద్దలు పాపయ్య, ప్రభాకర్, మహేష్ నాయుడు, గురవయ్య, షబ్బీర్ భాషా, సూరి, హేమాలయ, రాఘవులు, వెంకటేష్, భరత్ యువసేన సభ్యులు బాలాజీ రెడ్డి, వంశీ, వినయ్, లితీష్ హేమంత్, రాము, రమేష్, శివ, మురళి, మోహన్ కృష్ణ, రమేష్, గోవింద్, స్వామి, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ.ఎస్.ఐ స్థలంలో అక్రమ కట్టడంపై మున్సిపల్, రెవిన్యూ అధికారులకు పిర్యాదు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం, రాయలచెరువు రోడ్ లోని కార్మిక రాజ్య బీమా ఈఎస్ఐ ఆసుపత్రి మెయిన్ ఎంట్రన్స్ గేట్ ప్రక్కన వున్న ఆసుపత్రి కి చెందిన ప్రభుత్వ ఖాళీ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని అడ్డుకోవాలని ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, ఈఎస్ఐ కార్పొరేషన్ అధికారులు కలసి సోమవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, తిరుపతి అర్బన్ తహసీల్దార్ అధికారులకు పిర్యాదు చేశారు. ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన ఈఎస్ఐ ఆసుపత్రి స్థలంలో ఆర్.సి.రోడ్ ప్రధాన రహదారి అనుకోని వున్న ఆసుపత్రి స్థలంలో భవిష్యత్తు అవసరాలకోసం చుట్టూ కొంత స్థలాన్ని వదిలి ప్రహరీ గోడను నిర్మించుకొన్నామని, ఐతే.. ఆసుపత్రి ప్రధాన గేటు ముందు ఇరువైపులా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మా ణాలు కట్టడాలు చేస్తున్నారని, ఫలితంగా కార్మికులు, రోగులు లోనికి రావడానికి ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఈ పిర్యాదు లో పేర్కొన్నారు. ప్రస్తుతం అక్రమంగా నిర్మాణం చేస్తున్న స్థలంలో కోవిడ్ విపత్కర సమయంలో రెండేళ్ల క్రితం ప్రజల అవసరం కోసం కోవిడ్ రిసెప్షన్ సెంటర్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ పిర్యాదు లో పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించాలని విన్నవించారు.ఈ అక్రమ కట్టడం పై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె. శ్రీధర్, తిరుపతి ఈ. ఎస్. ఐ. కార్పొరేషన్ ప్రాంతీయ అధికారి రజనీకాంత్, ఈఎస్ఐసి ప్రాంతీయ బోర్డు మెంబెర్ ఎన్. మోహన్ తదితరులు మున్సిపల్ కమీషనర్, రెవిన్యూ అధికారులను కలసి పిర్యాదు చేశారు.ఈ అక్రమ కట్టడం విషయమై.. విజయవాడ ఈఎస్ఐసి రీజినల్ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ బీమా వైద్య శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు, అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె. శ్రీధర్ తెలిపారు.

తోటి వారికి సహాయం చేయడమే నిజమైన ధర్మం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : మనం ఎంత సంపాదించాం ఎంత ఎత్తుకు ఎదిగామనేది ముఖ్యం కాదని, మనతో పాటుగా మన తోటి వారికి సహాయం చేసి వారిని కూడా మనతో కలుపుకొని వెళ్లగలగడం నిజమైన ధర్మమనిపుత్తూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ కె ఎల్ ఎన్ రెడ్డి అన్నారు. స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం మరియు అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపాళెం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు పుత్తూరు కు చెందిన 30 మంది దృష్టి దోషం గల విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల ఈ రెండు పాఠశాలలో అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో భాగంగా మొత్తం 30 మంది విద్యార్థులలో దృష్టి దోషాలను గుర్తించారు. వీరికి ఒక్కొక్కరికి రూ 500 చొప్పున మొత్తం రూ- 15,000/- తో కళ్లద్దాలను కొనుగోలు చేసి స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి, డైట్ వైస్ ప్రిన్సిపాల్ బి. చెంగల్రాజు మాట్లాడుతూ స్వయంకృషి సంస్థ ద్వారా విద్యాభివృద్ధికి పలు కార్యక్ర మాలు నిర్వహించామని, భవిష్యత్తులో కొనసాగి స్తామని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారవేలు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు స్థాపించిన స్వయంకృషి సంస్థ ద్వారా గ్రామంలో మరియు పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించి భవిష్యత్తులో తమ తోటి వారికి చేతనైనంత సహాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ కోశాధికారి విజయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పుత్తూరు అధ్యక్షులు భాస్కర్ రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చిరంజీవులు, మోహన్ రాజు, గ్రామంలోని సీనియర్ సిటిజన్ సంఘ బాధ్యులుసుధాకర్‌రాజు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుభాషిణి ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

జగనన్న భూ హక్కు - భూ రక్ష ద్వారా ఖచ్చితత్వం గల హద్దుల ఏర్పాటు

గడువు లోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర - వెంకటగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం రీ సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు భూ యజమానులకు వివాద రహిత భూ హక్కు యాజమాన్య పత్రాలు అందజేయడం ముఖ్య ఉద్దేశ్యం అని, రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం గ్రామాలలో రీ సర్వే ప్రక్రియ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డి కే బాలాజీ, గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ మరియు జిల్లా సర్వే అధికారి జయరాజ్ తో కలిసి ముందుగా వెంకటగిరి మండలం లోని డి.సి కండ్రిగ గ్రామంలో క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సర్వే కు ముందు నోటీస్ లు అందజేయడం, దండోరా వేయడం చేశారా అని ఆరా తీయగా నిబంధనల మేరకు అధికారులు సర్వే కు ముందు ప్రజలకు తెలియచేస్తున్నారు అని గ్రామస్తులు తెలిపారు. అనంతరం రైతుల పొలంలో వెళ్లి అక్కడ జరిగిన గ్రౌండ్ ట్రూతింగ్ విధానం, వెక్టరైజేషన్ తీరును ఓ ఆర్ ఐ షీట్ లను పరిశీలించారు. సంబంధిత అధికారులకు సూచిస్తూ ఏదైనా కొలతల వ్యత్యాసాలు ఉన్నప్పుడు మాత్రం సంబంధిత భూ యజమానులకు నోటీస్ లు అందజేసి గ్రౌండ్ వ్యాలిడేషన్ చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం రీ సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు భూ యజమానులకు వివాద రహిత భూ హక్కు యాజమాన్య పత్రాలు అందజేయడం ముఖ్య ఉద్దేశ్యం అని, ఖచ్చితత్వం గల హద్దులు ఏర్పాటుతో స్టోన్ ప్లాంటేషన్ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు కలెక్టర్ వివరించారు. దీనిపై ఎలాంటి అపోహలు వద్దని సూచించారు. మండల డిప్యూటీ సర్వేయర్ చరణ్ వివరిస్తూ గ్రామంలో 114 ఎకరాల విస్తీర్ణం లో గల భూమి గ్రౌండ్ ట్రూతింగ్ వారం లోపు పూర్తి చేస్తామని తెలుపగా నిబంధనల మేరకు గడువు లోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మొక్కల పూడి గ్రామంలోని రీ సర్వే పూర్తి అయిన రైతుల పొలంలో స్టోన్ ప్లాంటేషన్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అవసరం మేరకు మాత్రమే రోవర్లను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి తాసిల్దార్ పద్మావతి, రీ సర్వే డిప్యూటీ తాశిల్దార్ చంగల్ రాణి సంబంధిత సర్వే అధికారులు పాల్గొన్నారు.

29 నుండి శిల్పారామంలో ప్రాంతీయ డ్వాక్రా బజార్ : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 29 నుండి ఏప్రిల్ 09 వరకు ప్రాంతీయ డ్వాక్రా బజార్, సరస్ ఫెయిర్- 2023 ను స్థానిక శిల్పారామం లో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళల / రైతు ఉత్పాదక గ్రూప్ ల వివిధ ఉత్పత్తుల ప్రదర్శన , అమ్మకాలు వుంటాయని నగర ప్రజలు వీటిని ప్రోత్సహించాలని, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పంచాయతీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయండి

-డీఎల్ పీవో రూపారాణి

విశాలాంధ్ర-తొట్టంబేదు: పంచాయతీల్లో వంద శాతం పన్నుల వసూలు చేయాలని తిరుపతి జిల్లా డీఎల్ పీవో రూపారాణి ఆదేశించారు. తొట్టంబేదు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రూపారాణి మాట్లాడుతూ... ప్రతి పంచాయతీ కార్యదర్శి వారి పరిధిలోని పన్నులు వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. మొండి బకాయిల వసూళ్లను వారికి నోటీసులు ఇచ్చి కోర్టు ద్వారా వసూలు చేయాలని ఆదేశించారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం పన్నులు వసూలు చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆమె తొట్టంబేదు-2 సచివాలయ పరిధిలో పన్నుల వసూళ్ల వివరాలను పరిశీలించారు. ఈనెల 31వ తేదీలోపు వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి, సీనియర్ పంచాయతీ కార్యదర్శి హంస ప్రకాష్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామములో అక్రమ లేఅవుట్లు

- పట్టించుకోని సంబంధిత అధికారులు, ఆగ్రహిస్తున్న గ్రామ ప్రజలు

- మామూలు మత్తులో మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది

విశాలాంధ్ర - తిరుపతి : పెళ్లకూరు మండలంలోని తాళ్ళాయిపాడు గ్రామం నందు 2018 వ సంవత్సరము శ్రీమతి ఎం.బృందావని మరియు ఇతరులు కలిసి తాళ్ళాయిపాడుకు సంబంధించిన రెవెన్యూ పొలాల నందు 8 ఎకరాల 83 సెంట్లు పొలములో లేఅవుట్ ఏర్పాటు చేసినారు.సర్వే నంబర్ ,80బి21,25,26,27,37 నుండి 44 సర్వేనెంబర్ 81లో 27నుండి 42 లలో 8 ఎకరాల 83 సెంట్లు కు లేఅవుట్ అప్రూవల్ కు పంపగా, పై పంట పొలాలకు సంబంధించిన పంచాయతీ ఎల్ ఆర్ నెంబర్ లేదని వారు పంపిన ఎఫ్ఎం బి , కంబైన్ స్కెచ్ నందు ఎనిమిది ఎకరాల 12 సెంట్లుకు మాత్రమే రికార్డు ఉన్నందున టౌన్ అండ్ కౌంట్రీ ప్లానింగ్ డిపార్ట్మెంట్ గుంటూరు వారు అనుమతి ఇవ్వకుండా తిరస్కరించారు. అదే సమయంలో గవర్నమెంట్ జీవో ప్రకారం 10 పర్సెంట్ భూమి గ్రామపంచాయతీకి కేటాయించుకపోవడంతో,అప్పటి పంచాయతీ కార్యదర్శి, మండల అభివృద్ధి అధికారి ,యు ఓ పి ఆర్ డి,గ్రామస్తులు కలిసి వెంచర్ లో ఉన్న రాళ్లను తొలగించి అడ్డుకున్నారు, అప్పటినుండి గ్రామస్తులకు వెంచర్ ఓనర్లకు నిరంతరం గొడవలు జరుగుతూ ఈ విషయమై కేసు నమోదయింది, గత ఐదు సంవత్సరాల నుండి రాణి వెంచర్ ఓనర్లు తిరిగి 2003 వ సంవత్సరం మార్చి నెలలో మూడు రోజులు సెలవు దినములు కావడంతో తిరిగి రాళ్లను నాటి వ్యాపారం కొనసాగిస్తున్నారు. పంచాయతీ పాలకులను,పంచాయతీ కార్యదర్శిని, యు, ఓ, పి ఆర్.డి,ని ఇలాంటి అవినీతి తిమింగలాలను, అడ్డుపెట్టుకొని వారికి లక్షల రూపాయలు పర్సంటేజీలు అందజేసి, పంట పొలాలను, ప్రభుత్వ భూమి 71 సెంట్లు కలుపుకొని కోట్ల రూపాయలు వ్యాపారాలు చేస్తున్న బకాసు రులు, ఇంత జరుగుతున్న సంబంధిత మండల అభివృద్ధి కార్యాలయ అధికారులు కన్నెత్తి చూడని వైనం,,రికార్డు ప్రకారం 71 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది,8 ఎకరాల 12 సెంట్లకు 10% భూమిని గ్రామానికి కేటాయించకుండా వెంచర్ ఓనర్లు అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తూ నిరంతరం గ్రామ స్తులను ఇబ్బంది పెడుతున్నారు, ఈ ఆదర్శ గ్రామాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని 71 సెంట్లు, పంట పొలాలను కాపాడి, వెంచర్ల బకాసురులు పై సంబంధిత అవినీతి అధికారులుపై తగు చర్య తీసుకోవాలని, తిరుపతి జిల్లా కలెక్టర్ ని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

ఐఎన్‌టిఎస్ఓ ఫలితాల్లో సత్తా చాటిన చైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర - నాయుడుపేట: ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ ఫలితాల్లో నాయుడుపేట చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సత్తా చాటి ప్రతిభను కనపరచడంతో పాటు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని పాఠశాల ఏజీఎం శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు పోటీరంగంలో అవసరమైన విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థి అత్యున్నత స్థాయిలో ఉండేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. అనంతరం ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన 221 మంది విద్యార్థినీ విద్యార్థులకు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్ ఇచ్చి పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పాఠశాల డీన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఐగా మల్లిఖార్జున బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తొట్టంబేదు: శ్రీకాళహస్తి పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ సీఐ గా మల్లికార్జున్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన నారాయణవనం, మదనపల్లి, వాయల్పాడు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా పనిచేశారు. పదోన్నతి పై సీఐగా నంద్యాలలో రెండు సంవత్సరాలు పనిచేశారు .అనంతరం డోన్ లో పనిచేస్తూ సాధారణ బదిలీల భాగంగా శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పనిచేయడానికి అవకాశం కలగడం శివయ్య సేవా భాగ్యమన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి సిబ్బంది సహకారంతో ముందుకు వెళ్తామన్నారు.